ప్రచురణార్హమైన

# భారతదేశ సర్వోన్నత న్యాయస్థానము
# సివిల్ అప్పీలు అధికార పరిధి
# సివిల్ అప్పీలు నెంబర్ 4778/2022

ఎన్ టి పి సి లిమిటెడ్ ...అప్పీలుదారు

వర్సెస్

మెస్సర్స్ ఎస్‌పిఎంఎల్ ఇన్ ఫ్రా లిమిటెడ్ ...ప్రతివాది

## తీర్పు

**పమిడిఘంటమ్ శ్రీ నరసింహ, న్యాయమూర్తి .**

1. మధ్యవర్తిత్వ ట్రైబ్యునల్ ఏర్పాటు కోసం మధ్యవర్తిత్వ మరియు రాజీ చట్టం , 1996 (ఇందులో ఇక మీదట 'చట్టం' గా పేర్కొనబడుతుంది) సెక్షన్ 11 (6) కింద ప్రతివాది దరఖాస్తును అనుమతిస్తూ ఢిల్లీ హైకోర్టు వెలువరించిన తీర్పు నుండి (ఎ ఆర్ బి పి నెంబర్ 477/2020 , తేదీ 08.04.2021) ప్రస్తుత అప్పీలు ఉత్పన్నమయింది. 27.05.2020 నాటి సెటిల్ మెంట్ అగ్రిమెంటు దృష్ట్యా పార్టీల మధ్య ఎటువంటి వివాదాలు లేవని మరియు మధ్యవర్తిత్వం కోసం దరఖాస్తు అనేది కార్య విధానానికి సంబంధించిన పునరాలోచన మరియు దుర్వినియోగమని అప్పీలుదారు కేసు.

2. 15.07.2002 నాటి ఉత్తర్వు ద్వారా , ఈ కోర్టు , అనుమతి మంజూరు చేస్తూ , రాజీ చేసే ట్రైబ్యునల్ ముందున్న తదుపరి ప్రొసీడింగులన్నింటిపైన స్టే విధించింది. చట్టంలోని సెక్షన్ 11 కింద పిటిషన్ దాఖలు చేయడానికి మరియు హైకోర్ట్ ఆక్షేపిత నిర్ణయానికి దారి తీసిన సంక్షిప్త వాస్తవాలు ఈ కింది విధంగా ఉన్నాయి.

3. **వాస్తవాలు:** అప్పీలుదారు మరియు ప్రతివాది, ఇందులో ఇకపై వరుసగా ఎన్ టి పి సి మరియు ఎస్ పి ఎం ఎల్ గా పేర్కొనబడతారు, "సింహాద్రి, విశాఖపట్టణం వద్ద ఎన్ టి పి సి లోని థర్మల్ పవర్ ప్రాజెక్ట్ స్టేజ్ II కోసం స్టేషన్ పైపింగ్ ప్యాకేజీ నిమిత్తం ఇన్స్టలేషన్ సర్వీసెస్" కోసం ఒప్పందం కుదుర్చుకున్నారు. సదరు కాంట్రాక్ట్ ఒప్పందం ప్రకారం, ఎస్ పి ఎం ఎల్ అప్పీలుదారు వ్యక్తిగత భాగం తరపున రూ. 14,96,89,136/- పర్ఫార్మెన్స్ బ్యాంక్ గ్యారంటీలను మరియు అడ్వాన్స్డ్ బ్యాంక్ గ్యారంటీలను (ఇందులో ఇకపై 'బ్యాంకు గ్యారంటీలు' గా పేర్కొనబడతాయి) జారీ చేసింది.

4. ప్రాజెక్టు విజయవంతంగా పూర్తయిన సందర్భంలో, 27.03.2019 తేదీన ఎన్ టి పి సి కంప్లీషన్ సర్టిఫికేట్ జారీ చేసింది. 10.04.2019 నాటి లేఖ ద్వారా, ఎన్టిపిసి ఎస్పిఎంఎల్ నుండి నో డిమాండ్ సర్టిఫికేట్ అందిన తర్వాత ఒప్పందం ప్రకారం చివరి చెల్లింపు విడుదల చేయబడుతుందని ఎస్పిఎంఎల్ కు తెలియజేసింది. 12.04.2019 తేదీన ఎస్పిఎంఎల్ కు తెలియజేసింది. 12.04.2019 తేదీన ఎస్పిఎంఎల్ నో డిమాండ్ సర్టిఫికేట్ జారీ చేసింది మరియు ఎన్టిపిసి కూడా చివరి చెల్లింపుగా రూ. 1,40,00,000/- ఏప్రిల్ 2019 న విడుదల చేసింది. అయితే బ్యాంక్ గ్యారంటీలు మాత్రం నిలిపివేయబడ్డాయి.

5. 14.05.2019 తేదీన, బొంగైగాన్, బార్హ్ మరియు కొర్బాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పార్టీల మధ్య పెండింగ్ లో ఉన్న రుణాలు మరియు వివాదాల కారణంగా బ్యాంక్ గ్యారంటీలు నిలిపివేయబడ్డాయని ఎన్టిపిసి ఎస్పిఎంఎల్ కు తెలియజేసింది. ఎస్పిఎంఎల్

సహజసిద్ధంగానే నిరసన వ్యక్తం చేసింది. 15.05.2019 నాటి లేఖ ద్వారా , బ్యాంక్ గ్యారంటీలను కొన్ని ఇతర ప్రాజెక్టులకు అనుసంధానం చేయడం ద్వారా కంప్లీషన్ సర్టిఫికేట్ మరియు నో డిమాండ్ సర్టిఫికేట్ జారీ చేసినప్పటికీ వాటిని నిలుపుదల చేయడం అన్యాయమని ఎస్‌పిఎంఎల్ ఎన్‌టిపిసి కి తెలియజేసింది. నిరసన తర్వాత , ఇదే ఒప్పందం ప్రకారం ఎన్‌టిపిసి పైన ఆరోపిత చర్యల కోసం రాబట్టుకొనే వీలున్న రూ. 72,01,53,899/- మొత్తాన్ని ఎన్‌టిపిసి నుండి ఎస్‌ఎంపిఎల్ డిమాండ్ చేసింది.

6. ఎస్‌ఎంపిఎల్ 12.06.2019 నాటి లేఖ ద్వారా , కాంట్రాక్ట్ లోని సాధారణ మరియు ప్రధాన నిబంధనల పరంగా పెండింగు లో ఉన్న వివాదాలను పరిష్కరించడానికి న్యాయ నిర్ణేతను నియమించాలని ఎన్‌టిపిసి ని కోరింది. ఎన్‌టిపిసి ఎటువంటి చర్య తీసుకోనందున , ఎస్‌పిఎంఎల్ బ్యాంక్ గ్యారంటీల విడుదల కోసం రాజ్యాంగంలోని అధికరణం 226 కింద రిట్ పిటిషన్ నెంబర్ 7213/2019 ను దాఖలు చేయడం ద్వారా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. రిట్ పిటిషన్ లోని అభ్యర్ధన:

"(ఎ) బ్యాంక్ గ్యారంటీలు (ఎ) 0040 ఐ ఎల్ జి 002609 , (బి) 0040 ఐ ఎల్ జి 001109, (సి) 0040 ఐ ఎల్ జి 001209 , (డి) 0040 ఐ ఎల్ జి 001309 విడుదలకు సంబంధించి ప్రతివాది జారీ చేసిన 14.05.2019 నాటి ఈ-మెయిల్ ను రద్దు చేస్తూ తగిన ఉత్తరువు (రిట్) , ఆదేశం (ఆర్డర్) , లేదా నిర్దేశం (డైరక్షన్) జారీ చేయాల్సిందిగాను మరియు పైన పేర్కొనబడిన బ్యాంక్ గ్యారంటీలను తక్షణమే విడుదల చేయవలసిందని ప్రతివాదిని ఆదేశించవలసింది; మరియు

(బి) న్యాయప్రయోజనాల దృష్ట్యా అవసరమైన ఏదైనా ఇతర ఉత్తరువు లేదా ఉత్తరువులను జారీ చేయవలసింది.

7. నోటీసు జారీ చేస్తూ , హైకోర్టు 08.07.2019 నాటి మధ్యంతర ఉత్తరువు ద్వారా బ్యాంక్ గ్యారంటీలను సొమ్ముగా మార్చవద్దని ఎన్‌టిపిసి ని ఆదేశించింది మరియు బ్యాంక్ గ్యారంటీలను ఇంకా సజీవంగా ఉంచాలని ఎస్‌పిఎంఎల్ ను ఆదేశించింది.

8. రిట్ పిటిషన్ పెండింగులో ఉండగా , పార్టీల మధ్య చర్చలు 27.05.2020 న సెటిల్ మెంట్ అగ్రిమెంట్ ద్వారా , నిలుపుదల చేసిన బ్యాంక్ గ్యారంటీలను విడుదల చేయడానికి ఎన్‌టిపిసి అంగీకరించింది. ఎస్‌పిఎంఎల్ కూడా పెండింగులో ఉన్న రిట్ పిటిషన్ ని ఉపసంహరించుకోవడానికి అంగీకరించింది మరియు సంబంధిత కాంట్రాక్ట్ కింద మధ్యవర్తిత్వంతో సహా ఎలాంటి ఇతర చర్యలను ప్రారంభించరాదని నిశ్చయించింది.

9. సెటిల్ మెంట్ అగ్రిమెంట్ ను అనుసరించి, బ్యాంక్ గ్యారంటీలను 30.06.2020 న ఎన్‌టిపిసి విడుదల చేసింది. 21.09.2020 నాటి ఢిల్లీ హైకోర్టు ఉత్తరువులో పేర్కొన్నట్టుగా ఎస్‌పిఎంఎల్ రిట్ పిటిషన్ ను ఉపసంహరించుకుంది.

10. పైన పేర్కొనబడిన వివాదాల పరిష్కారం మరియు అమలు తర్వాత , సదరు సెటిల్ మెంట్ అగ్రిమెంట్ ను ఎస్‌పిఎంఎల్ తిరస్కరించడంతో పాటు 10.10.2020 న చట్టంలోని సెక్షన్ 11 (6) కింద ఢిల్లీ హై కోర్టులో ప్రస్తుత దరఖాస్తును దాఖలు చేసింది. [కాంట్రాక్ట్ లోని సాధారణ షరతులలో క్లాజ్ 6.2 ఈ క్రింది విధంగా ఉంది:

"6.2 మధ్యవర్తిత్వం

6.2.1 యజమాని లేదా కాంట్రాక్టర్ న్యాయనిర్ణేత నిర్ణయం పట్ల అసంతృప్తిగా ఉన్న లేదా వివాదాన్ని సూచించిన ఇరవై ఎనిమిది (28) రోజుల లోపు నిర్ణయాన్ని ప్రకటించడంలో న్యాయ నిర్ణేత విఫలమైనా, అప్పుడు యజమాని లేదా కాంట్రాక్టర్ ,

ఈ విధమైన సూచన జరిగిన యాభై ఆరు (56) రోజులలోపు , వివాదాస్పద విషయానికి సంబంధించి , ఇక మీదట అందించిన విధంగా , మధ్యవర్తిత్వం ప్రారంభించాలనే దాని ఉద్దేశం గురించి న్యాయనిర్ణేతకు సమాచారం కోసం ఒక కాపీతో ఇతర పక్షానికి నోటీసు ఇవ్వవచ్చు మరియు ఈ విషయానికి సంబంధించి అటువంటి నోటీసును ఇవ్వకుండా మధ్యవర్తిత్వం నెరపడానికి లేదు.”]

ఈ మధ్యవర్తిత్వ పిటిషన్ లో సెటిల్ మెంట్ అగ్రిమెంట్ అమలు చేయడంలో బలవంతం మరియు ఆర్థిక అవరోధాన్ని ఏర్పడేలా చేసిందని ఎస్‌పిఎంఎల్ ఆరోపించింది. బ్యాంక్ గ్యారంటీల నిలుపుదల సెటిల్ మెంట్ అగ్రిమెంట్ నిబంధనలను అంగీకరించేలా ఎస్ఎంపిఎల్ ను ఒత్తిడి చేసింది. పదే పదే అభ్యర్థించినప్పటికీ మధ్యవర్తిని నియమించడంలో ఎన్‌టిపిసి విఫలమయిందని , అందువల్ల హైకోర్టు చట్టం ప్రకారం తన అధికార పరిధిని వినియోగించి మధ్యవర్తిత్వ ట్రైబ్యునల్ ను ఏర్పాటు చేయాలని ఎస్‌పిఎంఎల్ పేర్కొంది.

11. మధ్యవర్తిత్వ పిటిషన్ కు సంబంధించి ఇచ్చిన సమాధానంలో ఎన్‌టిపిసి రెట్టింపు అభ్యంతరాలను పేర్కొంది. ముందుగా , వివాద పరిష్కార నిబంధన 5 ప్రకారం వివాదాలను మొదట న్యాయ నిర్ణేతకు సూచించే తప్పనిసరి ముందస్తు మధ్యవర్తిత్వ విధానాన్ని అనుసరించడంలో ఎస్‌పిఎంఎల్ విఫలమైంది.

[కాంట్రాక్ట్ సాధారణ షరతులలో నిబంధన 6.1 కింద వివాద పరిష్కారం సమకూర్చబడింది మరియు కాంట్రాక్ట్ లోని ప్రత్యేక షరతులకు సంబంధించి క్లాజ్ 3 , ఇందులో ఇకపై 'వివాద పరిష్కార క్లాజ్ '; కాంట్రాక్ట్ సాధారణ షరతులలోని క్లాజ్ 6.1 ఈ క్రింది విధంగా ఉంది:

“6. వివాదాల పరిష్కారం

6.1 న్యాయ నిర్ణేత

6.1.1. కాంట్రాక్టుకు సంబంధించి లేదా దాని నుండి ఉత్పన్నమయ్యే విషయంలో యజమాని మరియు కాంట్రాక్టర్ మధ్యన ఏదైనా వివాదం తలెత్తినా దాని ఉనికి , చెల్లుబాటు లేదా రద్దు లేదా సౌకర్యాల అమలుకు సంబంధించి ఏదైనా విషయం – సౌకర్యాల పురోగతి సమయంలో లేదా అది పూర్తయిన తర్వాత మరియు కాంట్రాక్టును రద్దు పరచడానికి ముందు గాని లేదా తరువాత గాని , విడిచిపెట్టడం లేదా ఉల్లంఘించడం – పార్టీలు పరస్పర సంప్రదింపుల ద్వారా అటువంటి వివాదం లేదా వ్యత్యాసాన్ని పరిష్కరించడానికి ప్రయత్నిస్తాయి. పరస్పర సంప్రదింపుల ద్వారా అటువంటి వివాదాన్ని లేదా విభేదాన్ని పరిష్కరించడంలో పార్టీలు విఫలమైనట్లయితే, ఆ వివాదాన్ని ఏ పక్షం అయినా వ్రాతపూర్వకంగా న్యాయనిర్ణేతకు, ఒక కాపీని ఇతర పక్షానికి పంపాలి.”]

రెండవది, పార్టీల మధ్య వివాదాలు 27.05.2020 నాటి సెటిల్ మెంట్ అగ్రిమెంట్ ద్వారా పరిష్కరించబడ్డాయి. సెటిల్ మెంట్ అగ్రిమెంట్ కింద , ఎన్టిపిసి బ్యాంక్ గ్యారంటీలను విడుదల చేసింది మరియు ఎస్పిఎంఎల్ కూడా రిట్ పిటిషన్ ను ఉపసంహరించుకునేలా చేసింది, అందువల్ల , ఖరారు ఒప్పందం ద్వారా కాంట్రాక్టు విడుదలైంది. ఢిల్లీ హై కోర్టులో విచారణ సమయంలో అన్నీ సంఘటనలూ జరిగినందున, బలవంతం ఇంకా ఆర్థిక అవరోధం ఆరోపణలు తప్పు అని ఖండించారు , మరియు పార్టీలు సెటిల్ మెంట్ అగ్రిమెంట్ లోని నిబంధనలకు ఇష్టాపూర్వకంగా పాటించాయి. ఇంకా, రూ. 72,01,53,899/- డిమాండ్ అనేది తరువాతి ఆలోచన , ఇది ఒప్పందం కొనసాగుతున్న సమయంలో ఎన్నడూ

పేర్కొనబడలేదు. ఈ పరిస్థితులలో , చట్టంలోని సెక్షన్ 11 (6) కింద దరఖాస్తును తిరస్కరించాల్సిందిగా ఎన్‌టిపిసి విన్నవించింది.

12. **హై కోర్టు:** పార్టీల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను హై కోర్టు వివరంగా పరిశీలించింది. వివాద పరిష్కార నిబంధన కింద ఎస్‌పిఎంఎల్ ముందుగా ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగాన్ని ఆశ్రయించాలనే ఎన్‌టిపిసి చేసిన మొదటి వాదనను ఇది తిరస్కరించింది. వాస్తవానికి అటువంటి అభ్యర్థన గతంలో ఒకానొక సందర్భంలో ఎస్‌పిఎంఎల్ ద్వారా చేయబడిందని , అయితే ఎన్‌టిపిసి దానికి స్పందించడంలో విఫలమైందని పేర్కొంది. మధ్యవర్తిత్వం కోసం అభ్యర్థన మరియు సెటిల్ మెంట్ అగ్రిమెంట్ పై సంతకం చేయడంలో ప్రబలంగా ఉన్న ఆర్థిక అవరోధం ఆరోపణలపై హైకోర్టు ఈ కింది విధంగా పేర్కొంది:

> "66. ఎస్.పి.ఎం.ఎల్. మధ్యవర్తిత్వ నిబంధనను అమలు చేయడమే కాక వివాదాలను మధ్యవర్తిత్వానికి సూచించాలని కోరింది. ఈ మేరకు కోర్టును కూడా ఆశ్రయించింది. అందువల్ల, సెటిల్ మెంట్ అగ్రిమెంట్ లోకి ప్రవేశించడానికి ఆర్థికంగా అవరోధం కల్పించబడిందని నిరూపించడం ఎస్.పి.ఎం.ఎల్. కు కష్టమే. ఏది ఏమైనా , సెటిల్ మెంట్ అగ్రిమెంట్ పరంగా కాంట్రాక్ట్ అగ్రిమెంట్ విడుదల కాబడిందా /నవీకరించబడిందా అనే వివాదాన్ని ప్రత్యక్షంగా ఆమోదించలేనిది , అసంబద్ధమైనది లేదా పనికిరానిది అని ఈ కోర్టు అంగీకరించలేదు."
>
> (ప్రాముఖ్యత వివరణ అందించబడింది)

13. మాయావతి ట్రేడింగ్ (ప్రైవేట్) లిమిటెడ్ వర్సెస్ ప్రద్యుత్ దేబ్ బర్మన్ [(2019) 8 ఎస్ సి సి 714], విద్యాద్రోలియా అండ్ అదర్స్ వర్సెస్ దుర్గా ట్రేడింగ్ కార్పోరేషన్ [(2021) 2

ఎస్ సి సి 1 (ఇందులో ఇకపై 'విద్యాద్రోలియా')], డ్యూరో ఫెల్గుయెరా ఎస్.ఎ. వర్సెస్ గంగవరం పోర్ట్ లిమిటెడ్ [(2017) ఎస్.సి.సి. 729] సంజీవ్ ప్రకాష్ వర్సెస్ సీమా కుక్రేజా అండ్ అదర్స్ [(2021) 9 ఎస్ సి సి 732] మరియు ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపనీ లిమిటెడ్ అండ్ అనదర్ వర్సెస్ డైసిటెక్స్ ఫర్నిషింగ్ లిమిటెడ్ [(2020) 4 ఎస్ సి సి 621] కేసులలో ఈ కోర్టు తీర్పులను ప్రస్తావించిన తర్వాత మధ్యవర్తిత్వ పిటిషన్ ను హైకోర్టు అనుమతించింది. ఎన్టిపిసి తరపున ఢిల్లీ హైకోర్టు పూర్వోక్త జడ్జిని మధ్యవర్తిగా నియమించి, ప్రధాన (ప్రిసైడింగ్) మధ్యవర్తిని నియమించాలని సంబంధిత మధ్యవర్తులను ఆదేశించింది.

14. **పార్టీల వినతులు:** ఎన్టిపిసి తరపున సొలిసిటర్ జనరల్ మరియు ఆయనతో పాటు న్యాయవాది శ్రీ ఆదర్శ్ త్రిపాఠీ వాదనలు వినిపిస్తూ రిట్ పిటిషన్ హైకోర్టులో పెండింగులో ఉన్న సమయంలో 27.05.2020 తేదీన సెటిల్ మెంట్ అగ్రిమెంట్ కు ఒప్పందం కుదిరిందని నివేదించారు. అందువల్ల బలవంతం మరియు ఆర్థిక అవరోధం అనబడే ఆరోపణలు అవాస్తవం మరియు నమ్మదగనివి. కాంట్రాక్టు కొనసాగుతున్న సమయంలో, కంప్లీషన్ సర్టిఫికేట్ జారీ చేయడానికి ముందు లేదా తుది చెల్లింపు చేయడానికి ముందు కూడ ఎస్.పి.ఎం.ఎల్ ఎప్పుడూ క్లెయిమ్ లను పేర్కొనలేదని కూడా ఆయన వాదించారు. ఇంకా, రిట్ పిటిషన్ ను ఉపసంహరించుకునే ముందు సెటిల్ మెంట్ అగ్రిమెంట్ ప్రకారం బ్యాంక్ గ్యారంటీల విడుదల కోసం వేచి ఉండి, ఆ తర్వాత మధ్యవర్తిత్వ పిటిషన్ ను ఏర్పాటు చేయడంలో ఎస్.పి.ఎం.ఎల్ యొక్క ప్రవర్తన, బలవంతం ఆరోపణ వాస్తవంగా లేదని స్పష్టంగా నిరూపించబడింది. చివరగా, ఒక విషయం ప్రాథమికంగా మధ్యవర్తిత్వం వహించగలదా అనేది పరిశీలించడానికి పరిమిత పరిశీలన చేపట్టాల్సిన బాధ్యత హైకోర్టుకు ఉందని ఆయన వాదించారు. ఈ ప్రయోజనం ఆశించి ఎమ్మార్ ఇండియా లిమిటెడ్ వర్సెస్

తరుణ్ అగర్వాల్ ప్రాజెక్ట్స్ ఎల్ ఎల్ పి అండ్ అనదర్ [(2022) ఎస్ సి సి ఆన్లైన్ ఎస్ సి 1328] కేసులో ఈ కోర్టు ఇటీవల వెలువరించిన తీర్పును ఆయన ప్రస్తావించారు.

15. ప్రతివాది, ఎస్‌పిఎంఎల్ తరపు న్యాయవాది శ్రీ జైదీప్ గుప్తా వాదనలను వినిపిస్తూ మాయావతి ట్రేడింగ్ (పైన పేర్కొనబడినది) మరియు విద్యాద్రోలియా (పైన పేర్కొనబడినది) కేసులలో ఈ కోర్టు నిర్ణయాలననుసరించి చట్టంలోని సెక్షన్ 11 (6) కింద దరఖాస్తును నియంత్రించే న్యాయానుసారమైన సూత్రాలు సువ్యవస్థితమైనట్లుగా నివేదించారు. ప్రీ – రిఫరల్ దశలో , కోర్టు అధికార పరిధి పార్టీల మధ్య మధ్యవర్తిత్వ ఒప్పందం ఉందా అనే పరిశీలనకు పరిమితం చేయబడింది. హై కోర్టు నిర్ణయం విమర్శాతీతమైనదని , ఎందుకంటే సెటిల్ మెంట్ అగ్రిమెంట్ మితిమీరిన ప్రభావంతో లేదా బలవంతంగా అమలు చేయబడిందా అనే ప్రశ్న మధ్యవర్తిత్వ ట్రైబ్యునల్ ద్వారా నిర్ణయించబడవచ్చు అని ఆయన వెల్లడించారు.

16. **చట్టం యొక్క స్థానం:** ప్రస్తుత సందర్భంలో , చట్టంలోని సెక్షన్ 11 ప్రకారం హైకోర్టు ప్రీ – రిఫరల్ అధికార పరిధి గురించి మేము ఆందోళన చెందుతున్నాము మరియు చట్టంలోని సెక్షన్ 11 (6) కింద ఒక దరఖాస్తును పరిగణనలోకి తీసుకోవాల్సిన పరిమిత అవకాశాన్ని దృఢంగా చెప్పాలనుకుంటున్నాము.

> మధ్యవర్తిత్వ మరియు రాజీ చట్టం , 1996 (1996 యొక్క 26 వ చట్టం) , సెక్షన్ 11 (6):
>
> “(6) పార్టీలు అంగీకరించిన అపాయింట్ మెంట్ విధానంలో –
>
> (ఎ) ఆ విధానం ప్రకారం అవసరమైన విధంగా వ్యవహరించడంలో పార్టీ విఫలమైతే; లేదా

(బి) పార్టీలు , లేదా నియమించబడిన ఇద్దరు మధ్యవర్తులు , ఆ విధానం ప్రకారం వారి నుండి ఆశించిన ఒప్పందాన్ని చేరుకోవడంలో విఫలమవుతారు; లేదా

(సి) ఒక సంస్థతో సహా ఒక వ్యక్తి , ఆ విధానం ప్రకారం తనకు లేదా దానికి అప్పగించిన ఏ విధమైన పనిని నిర్వర్తించడంలో విఫలమైతే , ఒక పక్షం (సుప్రీంకోర్టు లేదా , సందర్భానుసారంగా , హైకోర్టు లేదా అటువంటి కోర్టు ద్వారా నియమించబడిన ఏదైనా వ్యక్తి లేదా సంస్థను) అవసరమైన చర్య తీసుకోవాలని అభ్యర్థించవచ్చు. అపాయింట్ మెంట్ ప్రక్రియపై ఒప్పంద నియామకం పొందడానికి ఇతర మార్గాలను అందిస్తే తప్ప."

17. చట్టంలో సెక్షన్ 11 (6ఎ) ఉనికిలోకి రాకముందు , ప్రీ – రిఫరల్ అధికార పరిధికి సంబంధించి చట్టం యొక్క స్థానం నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వర్సెస్ బోఘరా పాలిఫ్యాబ్ (ప్రైవేట్) లిమిటెడ్ [(2009) 1 ఎస్ సి సి 267] కేసులో ఈ కోర్టు రూపొందించిన చక్కగా వివరించబడిన సూత్రంపై ఆధారపడింది. బోఘరా పాలిఫ్యాబ్ లో , కాంట్రాక్టు ఒప్పందం మరియు ఉపసంహరణ ఆరోపించబడిన సందర్భాలలో మధ్యవర్తిత్వం లేని వివాదానికి సంబంధించిన విషయాన్ని కోర్టు పరిశీలించాల్సి ఉంటుంది. బోఘరా పాలిఫ్యాబ్ లోని సూత్రాన్ని అనుసరించి , యూనియన్ ఆఫ్ ఇండియా అండ్ అదర్స్ వర్సెస్ మాస్టర్ కంస్ట్రక్షన్ కంపెనీ [(2011) 12 ఎస్ సి సి 349] కేసులో డిశ్చార్జ్ వోచర్, నో – క్లెయిమ్ సర్టిఫికేట్ లేదా సెటిల్ మెంట్ అగ్రిమెంట్ యొక్క చెల్లుబాటు వివాదాస్పదంగా ఉన్నప్పుడు, పార్టీలను మధ్యవర్తిత్వానికి సూచించే ముందు ఆరోపణల యొక్క విశ్వసనీయతను కోర్టు ప్రాథమికంగా పరిశీలించాలని ఈ కోర్టు నిర్ధారించింది.

"18. మా పరిశీలనాభిప్రాయంలో , సంపూర్ణ రీతిలో నియమం లేదు. మోసం, బలవంతం, ఒత్తిడి లేదా మితిమీరిన ప్రభావంతో డిశ్చార్జ్ వోచర్ లేదా నో – క్లెయిమ్ సర్టిఫికేట్ పొందినట్లుగా హక్కుదారు వాదించినప్పుడు మరియు ఇతర పక్షం దాని కచ్చితత్వాన్ని వ్యతిరేకించిన సందర్భంలో, ప్రధాన న్యాయమూర్తి / ఆయనచే నియమింపబడిన వ్యక్తి ఈ అంశాన్ని తప్పనిసరిగా పరిశీలించాలి, కనీసం ప్రాథమికంగా , వివాదం విశ్వసనీయత కలిగిన దా మరియు వాస్తవమైనదేనా అని. డిశ్చార్జ్ వోచర్ లేదా నో – క్లెయిమ్ సర్టిఫికేట్ లేదా సెటిల్ మెంట్ అగ్రిమెంట్ చెల్లుబాటుకు సంబంధించి హక్కుదారు ప్రస్తావించిన వివాదం , ప్రాథమికంగా విశ్వసనీయత లోపించినట్లు కనిపిస్తే, వివాదాన్ని మధ్యవర్తిత్వానికి సూచించాల్సిన అవసరం ఉండదు."

అయినా మళ్ళీ, న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వర్సెస్ జనస్ పవర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ [(2015) 2 ఎస్ సి సి 424] కేసులో మోసం , బలవంతం, ఒత్తిడి లేదా మితిమీరిన ప్రభావానికి సంబంధించిన ఆరోపణలను సాక్ష్యాధారాల ద్వారా ఆరోపణలను వెల్లడించిన పార్టీ ప్రాథమికంగా నిరూపించాల్సి వుంటుందని ఈ కోర్టు అభిప్రాయపడింది.

"10. మా దృష్టిలో , ప్రతివాది వెలిబుచ్చిన అభ్యర్థనలో ఎటువంటి వివరాలు , విషయాలు లేవు , మరియు ఇది నిస్సారమైన నిశ్చితవాక్యం తప్ప మరేమీ కాదు. వాస్తవానికి ఆ సమయంలో గాని లేదా ఉపసంహరణ లేఖపై సంతకం చేసిన వెంటనే గాని ఎటువంటి నిరసన లేదా అభ్యంతరం తెలుపలేదు , 31.03.2011 నాటి నోటీసు కూడా దాదాపు మూడు వారాల తర్వాతిదని మరియు సూచించిన నిబంధనలను స్వీకరించడం తప్ప మరో ప్రత్యామ్నాయ

మార్గం లేనంతగా ప్రతివాది యొక్క ఆర్థిక పరిస్థితి ప్రమాదకరంగా లేదని , ప్రస్తుత కేసులో ఉపసంహరణ మరియు ఉపసంహరణ లేఖపై సంతకం చేయడం అనుచిత ప్రభావం చూపడం వల్ల కాదని మా దృఢమైన భావన. అటువంటి ఉపసంహరణ మరియు ఉపసంహరణ లేఖపై సంతకం స్వచ్ఛందం మరియు ఎటువంటి బలవంతం లేదా అనుచిత ప్రభావం లేనటువంటిది. ఈ పరిస్థితులలో ఉపసంహరణ లేఖను అమలు చేసిన తరువాత, దావాకు పూర్తి మరియు తుది పరిష్కారం ఉందని మేము నిర్ధారిస్తున్నాము. ఈ కారణంగా సమ్మతి మరియూ సంతృప్తి ఉందా అనే ప్రశ్నకు మా సమాధానం సానుకూలంగా ఉన్నందున , మా దృష్టిలో చట్టంలోని సెక్షన్ 11 కింద హైకోర్టు అధికారాన్ని వినియోగించడం సమర్థనీయం కాదు."

18. ఈ పూర్వాపరాలకు శాసనపరమైన ప్రతిస్పందనగా , మధ్యవర్తిత్వ మరియు రాజీ (సవరణ) చట్టం 2015 [(2016 చట్టం 3) , ఇందులో ఇకపై '2015 సవరణలు' గా పేర్కొనబడుతుంది] ద్వారా సబ్-సెక్షన్ (6ఎ) చట్టంలోని సెక్షన్ 11 కు జోడించబడింది, అది ఈ కింది విధంగా ఉంది:

> "(6-ఎ) సర్వోన్నత న్యాయస్థానం లేదా , సందర్భానుసారంగా , ఉన్నత న్యాయస్థానం, సబ్ – సెక్షన్ (4) లేదా సబ్ – సెక్షన్ (5) లేదా సబ్ – సెక్షన్ (6) కింద ఏదైనా దరఖాస్తును పరిశీలించేటప్పుడు , ఏ కోర్టు తీర్పు అయినా , డిక్రీ అయినా , లేదా ఉత్తరువు అయినా మధ్యవర్తిత్వ ఒప్పంద ఉనికిని పరిశీలించడానికి పరిమితం అవుతుంది.
>
> (ప్రాముఖ్యత వివరణ అందించబడింది)

19. శాసనాత్మక మార్పును పరిగణనలోకి తీసుకుంటూ ఈ కోర్టు డ్యూరో ఫెల్గురా (పైన పేర్కొనబడినది) కేసులో 2015 సవరణల తర్వాత, చట్టంలోని సెక్షన్ 11 (6) ప్రకారం కోర్టు పరిశీలించడానికి కోర్టు అధికార పరిధి పరిమితం చేయబడిన మరియు గమనించిన అంశం మధ్యవర్తిత్వ ఒప్పందం పార్టీల మధ్య ఉందా – "ఏమీ ఎక్కువ కాదు , తక్కువ ఏమీ లేదు." [నోట్ 7, పేరా 59; కురియన్ జోసెఫ్, జె. ఏకాభిప్రాయం]

20. అయితే, 2019 సంవత్సరంలో యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వర్సెస్ యాంటిక్ ఆర్ట్ ఎక్స్ పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ [(2019) 5 ఎస్ సి సి 362] కేసులో ఈ కోర్టు మధ్యవర్తిత్వానికి సూచన కోసం చేసిన దరఖాస్తుకు వ్యతిరేకంగా 'ఒప్పందం మరియు సంతృప్తి' గురించిన అభ్యంతరాన్ని అంగీకరించింది.

> "21. ప్రస్తుత కేసులో , డిశ్చార్జ్ వోచర్ పై ప్రతివాది సంతకం చేసిన తర్వాత , ప్రాథమికంగా ఎటువంటి వివాదం కొనసాగలేదు. క్లెయిమ్ చివరకు ఒప్పందం మరియు సంతృప్తితో పరిష్కరించబడింది మరియు క్లెయిమ్ సెటిల్ అయిన 11 వారాల తర్వాత మొదటిసారిగా డిశ్చార్జ్ వోచర్ పై అనుచిత ప్రభావంతో బలవంతంగా సంతకం చేయబడిందని , ఎటువంటి సమర్థించే ప్రాథమిక సాక్ష్యాధారాలు రికార్డులో ఉంచబడలేదని మొదటిసారి నిరసన రూపంలో ఒక లేఖను 27.07.2016 తేదీన పంపారు. ఇది క్లెయిమ్ ఒప్పందం ప్రకారం ఎటువంటి మధ్యవర్తిత్వ వివాదం లేకుండా ఒప్పందం ప్రకారం పరిష్కరించబడిందని , తీర్పు కోసం మధ్యవర్తికి పంపబడుతుందని నిర్ధారించాలి.

22. మా పరిశీలనాభిప్రాయంలో , ఆక్షేపిత తీర్పును వెలువరించడంలోను మరియు మధ్యవర్తిని నియమించడంలోను , ఒప్పందం మధ్యవర్తిత్వ వివాదంతో కూడుకునియుందని ప్రాథమికంగా ధృవీకరించడానికి రికార్డులో ఎటువంటి అనుబంధ సాక్ష్యము లేకుండా , యాంత్రికమైన ప్రక్రియను అవలంబించడంలో స్పష్టమైన తప్పిదానికి హైకోర్టు పాల్పడడంతో న్యాయనిర్ధారణ కోసం దీనిని మధ్యవర్తికి అప్పగించాల్సిన అవసరముంది."

21. యాంటిక్ ఆర్ట్ ఎక్స్ పోర్ట్స్ (పైన పేర్కొనబడినది) లో ఉన్న విధానాన్ని వ్యతిరేకించడానికి ఈ కోర్టుకు ఎక్కువ సమయం పట్టలేదు. మాయావతి ట్రేడింగ్ (పైన పేర్కొనబడినది) లోని ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం యాంటిక్ ఆర్ట్ ఎక్స్ పోర్ట్స్ లోని నిర్ణయాన్ని స్పష్టంగా కొట్టివేసింది, ఈ కింద పేర్కొనబడిన విధంగా:

"10. ఈ స్థితి కారణంగా, ఈ కోర్టు నిర్దేశించిన 2015 సవరణకు ముందున్న చట్టం, ఒప్పందం మరియు సంతృప్తి జరిగిందా లేదా అనే దానిపై పరిశీలించడం కూడా ఇప్పుడు చట్టపరంగా రద్దు చేయబడిందని స్పష్టమవుతుంది. ఈ వైఖరి కారణంగా , పైన పేర్కొనబడిన తీర్పులో ఉన్న తర్కంతో ఏకీభవించడం కష్టం , ఎందుకంటే సెక్షన్ 11 (6-ఎ) అనేది మధ్యవర్తిత్వ ఒప్పందం ఉనికిని పరిశీలించడానికి మాత్రమే పరిమితం చేయబడింది మరియు డ్యూరో ఫెల్గుయెరా, ఎస్ఏ కేసులోని తీర్పులో పేర్కొన్న విధంగా సంకుచిత భావంలో అర్థం చేసుకోవాలి.

22. ఈ విషయంపై మొత్తం కేసు చట్టాన్ని విద్యాద్రోలియా (పైన పేర్కొనబడినది) కేసులో ఈ కోర్టులోని ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం పరిశీలించింది మరియు చట్టంలోని సెక్షన్ 11 (6) ప్రకారం ముందస్తు రిఫరల్ అధికార పరిధికి సంబంధించి ఒక సమగ్ర సూత్రాన్ని నిర్దేశించింది. తీర్పులోని సంబంధిత భాగం ఈ కింది విధంగా ఉంది:

> "153. తదనుసారం , ఆర్బిట్రేషన్ చట్టంలోని సెక్షన్ 11 లోని 'మధ్యవర్తిత్వ ఒప్పందం యొక్క ఉనికి ' అనే వ్యక్తీకరణ మధ్యవర్తిత్వ ఒప్పందం యొక్క చెల్లుబాటు అంశాన్ని కలిగి ఉంటుందని మేము భావిస్తున్నాము , అయితే రిఫరల్ దశలో ఉన్న కోర్టు ప్రాథమిక పరీక్షను ఈ తీర్పులో పేర్కొన్న సూత్రాల ఆధారంగా వర్తింపజేస్తుంది. చర్చనీయాంశమైన మరియు వివాదాస్పదమైన వాస్తవాలు మరియు సహేతుకమైన రీతిలో వాదించదగిన కేసు మొదలైన సందర్భాలలో, కోర్టు మధ్యవర్తిత్వ ఒప్పందానికి కట్టుబడి ఉండాల్సిందని పార్టీలను బలవంతం చేస్తుంది , అందుకు కారణం మధ్యవర్తిత్వ ట్రైబ్యునల్ కు ప్రాథమిక అధికార పరిధి మరియు మధ్యవర్తిత్వం లేని వివాదాలను నిర్ణయించే అధికారం ఉండడమే.
>
> 154. 'మధ్యవర్తిత్వాన్ని ఎవరు నిర్ణయిస్తారు?' అనే శీర్షిక కింద చర్చ ఈ కింద పేర్కొన్న విధంగా సుస్పష్టం:
>
> 154.1. పటేల్ ఇంజినీరింగ్ లిమిటెడ్ [ఎస్ బి పి అండ్ కంపెనీ వర్సెస్ పటేల్ ఇంజినీరింగ్ లిమిటెడ్ [(2005) 8 ఎస్ సి సి 618] కేసులోని తీర్పు పరిమాణం, మధ్యవర్తిత్వ చట్టంలోని సెక్షన్ లు 8 లేదా 11 కింద దరఖాస్తును నిర్ణయించేటప్పుడు కోర్టు ద్వారా న్యాయసమీక్ష పరిధిపై , 2016 చట్టం 3 ద్వారా సవరణాలను పోస్ట్ చేయండి (03.10.2015 నుండి గతానికి వర్తించే

విధంగా) మరియు 2019 చట్టం 33 (09.08.2019 నుండి గతానికి వర్తించే విధంగా) ప్రకారం సవరణలను పోస్ట్ చేసినప్పటికీ, ఇకపై వర్తించదు.

154.2. మధ్యవర్తిత్వ చట్టంలోని సెక్షన్ లు 8 మరియు 11 కింద కోర్టు యొక్క న్యాయ సమీక్ష మరియు అధికార పరిధి ఒకేలా ఉంటుంది కానీ చాలా మితంతో కూడుకునియున్నవి మరియు పరిమితం చేయబడినవి.

154.3. సాధారణ నియమం మరియు సూత్రం ఆధారంగా 2016 చట్టం 3 మరియు 2019 చట్టం 33 నుండి సుస్పష్టమైన శాసన ఆదేశం మరియు విభజన మరియు యోగ్యత – సమర్థత సూత్రాన్ని దృష్టిలో ఉంచుకుని, అ న్ని మధ్యవర్తిత్వం లేని వివాదాంశాలను నిర్ధారించడానికి , నిర్ణయించడానికి మధ్యవర్తిత్వ ట్రైబ్యునల్ ప్రాధాన్యమైన ప్రాథమిక అధికారం. మధ్యవర్తిత్వ చట్టంలోని సెక్షన్ 34(2)(ఎ) లోని సబ్ – క్లాజులు ( i), (ii) లేదా (iv) లేదా సెక్షన్ 34 (2) (బి) లోని సబ్ – క్లాజ్ (i) పరంగా మధ్యవర్తి తీర్పు తర్వాత మధ్యవర్తిత్వం లేని అంశాలపై కోర్టుకు 'సెకండ్ లుక్' అధికారం ఇవ్వబడింది.

154.4. మధ్యవర్తిత్వ ఒప్పందం ఉనికి లో లేదని , చెల్లదని లేదా వివాదాలు మధ్యవర్తిత్వం లేనివని స్పష్టంగా మరియు ప్రత్యక్షంగా నిర్ధారించబడినప్పుడు , అరుదుగా కోర్టు వాదాక్షేపకునిగా (డెమర్రర్) సెక్షన్ 8 లేదా సెక్షన్ 11 దశలో జోక్యం చేసుకోవచ్చు , అయితే మధ్య వర్తిత్వం కాని స్వభావం మరియు అంశం కొంత వరకు , న్యాయపరమైన పరిశీలన స్థాయి మరియు స్వభావాన్ని నిర్ణయిస్తాయి. నియంత్రిత మరియు పరిమిత సమీక్ష అనేది 'మధ్యవర్తిత్వం లేనిది' మరియు డెడ్ వుడ్ ను నరికివేయడం అనే విషయం స్పష్టంగా ఉన్నప్పుడు మధ్యవర్తిత్వానికి బలవంతంగా పార్టీలను తనిఖీ చేయడం

మరియు రక్షించడమే అవుతుంది. మధ్యవర్తిత్వం లేని వాటికి సంబంధించిన వివాదాలు స్పష్టమైన రీతిలో వాదించదగ్గవి అయినప్పుడు కోర్టు డిఫాల్ట్ గా ఈ విషయాన్ని సూచిస్తుంది ; సారాంశ ప్రొసీడింగులలో పరిశీలనకు సరిపోని మరియు అసంపూర్తిగా ఉన్నప్పు డు; వాస్తవాలు వివాదాస్పదమైనప్పుడు ; మధ్యవర్తిత్వాన్ని వ్యతిరేకించే పార్టీ ఆలస్యం చేసే వ్యూహాలను అవలంబించినప్పుడు లేదా మధ్యవర్తిత్వ ప్రొసీడింగుల చర్యల నిర్వహణను బలహీన పరచినప్పుడు. మధ్యవర్తిత్వ ట్రైబ్యునల్ యొక్క అధికార పరిధిని స్వాధీనపర్చుకోటానికి చిన్న విచారణ లేదా విస్తృతమైన సమీక్షలోకి ప్రవేశించడానికి ఇది వేదిక కాదు , కానీ ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగంగా సమగ్రతను మరియు సామర్థ్యాన్ని ధృవీకరించడానికి మరియు సమర్థించడానికే.

(ప్రాముఖ్యత వివరణ అందించబడింది)

23. ప్రీ – రిఫరల్ దశలో న్యాయపరమైన సూక్ష్మ పరిశీలన పరిమిత పరిధి 'ప్రైమాఫేషీ రివ్యూ' (ప్రథమమైన పునస్సమీక్ష) శోధన ద్వారా దాటబడుతుంది. అది ఈ కింది విధంగా వివరించబడింది:

"133. సెక్షన్ 8 కు సంబంధించి ప్రాథమిక కేసును మధ్యవర్తిత్వ ట్రైబ్యునల్ ముందు ఏర్పాటు చేయాల్సిన పార్టీలు దాఖలు చేసిన కేసు పూర్వాపరాల (మెరిట్స్) ఆధారంగా కలవరపడకూడదు. చెల్లుబాటు అయ్యే మధ్యవర్తిత్వ ఒప్పందం ప్రకారం ప్రాథమికంగా మధ్యవర్తిత్వం వహించే దావా విషయానికి ఇది పరిమితం చేయబడింది. ప్రైమా ఫేషీ కేసు (ప్రథమ దృష్ట్యా నమ్మదగే కేసు) అంటే ఈ అంశాలకు సంబంధించిన వాదనలు నిజాయితీతో

కూడుకుని ఉన్నాయని అర్థం. విభజన మరియు యోగ్యత సమర్థత సూత్రాలు మరియు మధ్యవర్తిత్వ చట్టంలోని సెక్షన్ 34 తో కలిపి చదివినప్పుడు , రిఫరల్ కోర్టు చిక్కుకోకుండా, దీనికి విరుద్ధంగా మంచి మరియు దృఢమైన కారణాలు ఉంటే తప్ప కట్టుబడి ఉండమని పార్టీలను బలవంతం చేస్తుంది.

134. ప్రధమమైన నమ్మదగే పరిశీలన పూర్తి పునస్సమీక్ష కాదు కానీ ప్రాధమిక మొదటి పునస్సమీక్ష స్పష్టంగా మరియు ప్రత్యక్షంగా ఉనికిలో లేని మరియు చెల్లని మధ్యవర్తిత్వ ఒప్పందాలు మరియు మధ్యవర్తిత్వ వివాదాలను తొలగించడానికి, సంప్రదింపు దశలో ప్రధమమైన పునస్సమీక్ష అనేది డెడ్ ఉడ్ ను కత్తిరించడం మరియు తిన్నని కేసులో అవివేక చర్యగాను మరియు పేలవంగాను అయినపుడు పక్క కొమ్మలను సొగసుగా ట్రిమ్ చేయడం , తొలగించడం, మరియు వ్యాజ్యానికి మూలమైన వాస్తవాలు మరియు శిక్షాస్మృతిపై మొదటి దశలోనే వ్యాజ్యం ఆగిపోవాలి. చెల్లుబాటు అయ్యే మధ్తవర్తిత్వ ఒప్పందం లేదని లేదా వివాదాలు /విషయాలు మధ్యవర్తిత్వం కానివని కోర్టు నిర్ధా రించినపుడు మాత్రమే సెక్షన్ 8 కింద దరఖాస్తు తిరస్కరించబడుతుంది. ఈ దశలో , కోర్టు దట్టమైన చిక్కుల్లో కూరుకుపోయి వాస్తవాల చర్చనీయాంశాలను నిర్ణయించకూడదు. సంప్రదింపు ప్రొసీడింగులు ప్రాధమిక మరియు సంక్షిప్తం చిన్న విచారణ కాదు.....

......

.....

138. ...మరోవైపు , ఒప్పందాల ఏర్పాటు , ఉనికి , చెల్లుబాటు మరియు మధ్తవర్తిత్వం లేని వాటికి సంబంధించిన సమస్యలు మరియు సంబంధిత వివాదాలు /క్లయిమ్ ల పూర్వాపరాలకు సంబంధించిన సమస్యలలో

అనుసంధానించబడి, ముడిపడి ఉంటాయి. అవి వాస్తవమైనవి మరియు వివాదాస్పదమైనవి మరియు మధ్యవర్తిత ట్రిబ్యూనల్ నిర్ణయించవలసినది.

139. కోర్టు చట్టబద్ధమైన కారణాలవల్ల , ప్రభుత్వ మరియు ప్రైవేటు వనరులను వృదా చేయడాన్ని నిరోధించడానికి న్యాయపరమైన విచక్షణాధికారాన్ని వినియోగించుకోవచ్చని గమనించినప్పటికీ, మేము చాలా నిర్ణాయకంగా ఉండాలనుకోవడం లేదు. సంప్రదింపుల దశలో వివరణాత్మక పూర్తి సమీక్ష లేదా సుదీర్ఘ సమీక్షను చేపట్టడం వివాద పరిష్కార యంత్రాంగంగా మధ్యవర్తిత్వంయొక్క సమగ్రత మరియు సమర్ధతను బలహీనపరచడంలో ఆటంకం కలిగిస్తుంది మరియు ఆలస్యానికి కారణమవుతుంది. దీనికి విరుద్ధంగా , కోర్టు జోక్యం చేసుకోవడానికి చాలా అయిష్టంగా ఉంటే , అది మధ్తవర్తిత్వం మరియు కోర్టు రెండింటి ప్రభావాన్ని బలహీనపరుస్తుంది. ప్రాథమిక పరిశీలనకు లోతైన పరిశీలన అవసరమయ్యే కొన్ని సందర్భాలు ఉన్నాయి. కోర్టుయొక్క సవాలు ఏమిటంటే , అది ప్రాథమిక కేసును పరిశీలించడం లేదా సంయమనం పాటించడంకోసం సరైన పరిమాణం మరియు సందర్భాన్ని కనుగొనడం. సంప్రదింపుల దశలో మధ్యవర్తిత్వానికి ఆటంకం కలిగించే వ్యూహాలను నివారించడం మరియు విషయం స్పష్టంగా మధ్యవర్తిత్వం లేని సమయంలో బలవంతంగా మధ్యవర్తిత్వం వహించకుండా పార్టీలను రక్షించడం మధ్య చట్టపరమైన ఆదేశానికి సరైన సమతుల్యత అవసరం.

140. తదనుగుణంగా, ప్రాథమిక సమీక్ష అసంపూర్తిగా ఉన్నట్లు కనిపించినపుడు, లేదా వివరణాత్మక పరిశీలన అవసరమైనందున సరిపోదని పరిగణనలోకి తీసుకున్నపుడు, ఈ విషయాన్ని పార్టీల సమ్మతి ద్వారా ఎంపిక

చేసిన మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్ తుది నిర్ణయానికి వదిలివేయాలి. ఆలస్యం చేయడం లేదా వాయిదా వేయకపోవడం మరియు సంప్రదింపుల ప్రొసీడింగులను ఆలస్యం చేయడానికి మరియు అడ్డుకోవడానికి పార్టీలను ఉపయోగించకుండా నిరుత్సాహపరచడం అనేది అంతర్లీన ఉద్దేశం. అటువంటి సందర్భాలలో ఈ దశలో కోర్టుల పూర్తి సమీక్ష మధ్యవర్తిత ట్రిబ్యునల్ యొక్క అధికారపరిధిని ఆక్రమిస్తుంది మరియు కోర్టులు మరియు మధ్యవర్తిత ట్రిబ్యు నల్ మధ్య అధికారపరిధిని కేటాయించే శాసన పథకాన్ని ఉల్లంఘిస్తుంది. మత్యవర్తిత్వ ట్రిబ్యూనల్ తో ప్రాధమిక మరియు మొదటి న్యాయ నిర్ణేతగా వ్యాజ్యన్ని కేంద్రీకరించడం ప్రయోజనకరంగా ఉంటుంది , ఎందుకంటే ఇది వివాదాలను త్వరితగతిన మరియు సమర్ధవంతంగా పరిష్కరించడానికి సహాయపడుతుంది.

(ప్రాముఖ్యత వివరణ అందించబడింది)

24. విద్యా ద్రోలియా (పైన పేర్కొనబడినది) కేసులో నిర్దేశించిన సాధారణ నియమం మరియు సూత్రాన్ని అనుసరించి , మధ్యవర్తిత్వం లేని అన్ని ప్రశ్నలను నిర్ణయించడానికి మరియు నిర్ధారించడానికి మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్ ప్రాధాన్యమైన ప్రాధమిక అధికార సంస్థ అని ఈ కోర్టు స్థిరంగా పేర్కొంటోంది. ప్రవీణ్ ఎలక్ట్రికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వర్సెస్ గెలాక్సీ ఇన్ ఫ్రా అండ్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ((2021) 5 యస్ సి సి 671 పెరాలు 29,30), సంజీవ్ ప్రకాష్ వర్సెస్ సీమా కుకెర్జా అండ్ ఆదర్స్ [(2021) 9 యస్ సి సి 732] , మరియు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ వర్సెస్ ఎన్ సి సి లిమిటెడ్ [(2022) యస్ సి సి ఆన్లైన్ యస్ సి 896] కేసులలో మధ్యవర్తిత్వం లేని అభ్యంతరంపై ఈ కేసులలో మధ్యవర్తిత్వం లేని అభ్యంతరంపై ఈ కేసులలో ప్రతిదానిలో ప్రాధమిక సమీక్ష అసంపూర్తిగా ఉన్నట్లు కనుగొనబడినందున పార్టీలు మధ్యవర్తిత్వం కోసం సూచించబడ్డాయి.

బి యస్ ఎన్ ఎల్ అండ్ అనదర్ వర్సెస్ నార్టెల్ నెట్ వర్క్ ఇండియా (ప్రైవేట్) లిమిటెడ్ [(2021) 5 యస్ సి సి 738] (ఇందులో ఆకపై 'నోర్టెల్ నెట్ వర్క్' గా పేర్కొనబడుతుంది) మరియు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ వర్సెస్ బి.రామచంద్రయ్య అండ్ సన్స్ [(2021) 5 యస్ సి సి 705] కేసులలో మధ్యవర్తిత్వం లేనిదని స్పష్టంగా ఉన్నపుడు కోర్టు పార్టీలను మధ్తవర్తిత్వానికి సూచించకూడదనే సాధారణ సూత్రానికిగల మినహాయింపుననుసరించి మధ్యవర్తిత్వం తిరస్కరించబడింది , అందుకు కారణం పార్టీల వాదనలు సమాయనుకూలంగా నిషేధించబడ్డాయి.

25. **ఐ ఆఫ్ ద నీడిల్:** చట్టంలోని సెక్షన్ 11(6) ప్రకారం కోర్టులయొక్క ప్రీ–రిఫరల్ అధికార పరిధి చాలా సంకుచితమని మరియు రెండు విచారణలను కలిగి ఉంటుందని పైన పేర్కొన్న పూర్వాపరాలు చట్టం యొక్క స్థితిని స్పష్టీకరిస్తాయి. ప్రాధమిక విచారణ అనేది మధ్యవర్తిత్వ ఒప్పందంయొక్క ఉనికి ఇంకా చెల్లుబాటుకు సంబంధించినది , ఇందులో ఒప్పందానికి సంబంధించిన పార్టీలు మరియు పేర్కొన్న ఒప్పందంలోని దరఖాస్తుదారు గోప్యతగురించికూడా వివరణ ఉంటుంది. ఇవి రిఫరల్ కోర్టుద్వారా క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అంశాలు సంప్రదింపుల దశలో తలెత్తే ద్వితీయ విచారణ వివాదంయొక్క నాన్ ఆర్బిట్రబిలిటీకి సంబంధించి ఉంటుంది.

26. సాధారణ నియమం మరియు సూత్రం ప్రకారం , మధ్యవర్తిత్వంలోని అన్ని ప్రశ్నలను నిర్ణయించడానికి, మరియు నిర్ధారించడానికి మధ్యవర్తిత్వ ట్రిబ్యు నల్ ఎక్కువగా ఇష్టపడే మొదటి అధికార సంస్థ. నిబంధనకు మినహాయింపుగా మరియు అరుదుగా వాదాక్షేపకునిగా , రిఫరల్ కోర్టు స్పష్టంగా మరియు మధ్యవర్తిత్వంలోని క్లైములను తిరస్కరించవచ్చు. ఈ స్థితిని వివరిస్తూ , విద్యా డ్రోలియా (పైన పేర్కొనబడినది) కేసులో నిర్దేశించిన సూత్రాలనుండి వ్యక్తీకరించబడే , ఈ కోర్టు నోర్టల్ నెట్ వర్క్స్ (పైన పేర్కొనబడినది) (నోట్ 22 , పేరా 45.1) కేసులో ఈ కింది విధంగా నిర్ధారించింది:

"45.1.... జ్యుడీషియల్ ఫొరంగా సెక్షన్11 కింద అధికారపరిధిని అమలుచేస్తునపుడు , కోర్టు యోగ్యతలేని , పనికిమాలిన మరియు నిజాయితీలేని వ్యాజ్యాన్ని పరీక్షించడానికి మరియు కొట్టివేయడానికి ప్రాధమిక పరీక్షను అమలు చేయవచ్చు. కోర్టుల పరిమిత అధికార పరిధి సంప్రదింపుల దశలో త్వరిత మరియు సమర్ధవంతమైన పరిష్కారాన్ని నిర్ధారిస్తుంది. సంప్రదింపుల దశలో, క్లైమ్ లు ప్రత్యక్షంగా కాలపరిమితి లేనివి మరియు అమలులో లేనివి , లేదా ఎటువంటి వివాదాలు లేనివని స్పష్టమయినప్పుడు మాత్రమే కోర్టు జోక్యం చేసుకోగలదు...."

27. క్లెయిమ్ యొక్క నాన్ —ఆర్బిట్రబిలిటీని పరిశీలించడానికి సూక్ష్మ పరిశీలన యొక్క ప్రమాణం ప్రాధమికంగా మాత్రమే ఉంటుంది. రిఫరల్ కోర్టులు వివాదాస్పద వాస్తవాలపై పూర్తి సమీక్షను చేపట్టకూడదు; అవి తప్పనిసరిగా ప్రాధమిక మొదటి సమీక్షకు మాత్రమే పరిమితం అయి వుండాలి. మధ్యవర్తిత్వంపై వాదన నిజాయితీగా ఉందా లేదా అని కోర్టులు పరిశీలించాల్సిన అవసరంకూడా దీనికి ఉంది. (ఇంతకుముందు చెప్పబడినదే) వాస్తవాలను ప్రాథమికంగా పరిశీలించడంవల్ల క్లయిము మధ్యవర్తిత్వంలేనిదనడానికి ఎలాంటి ఆధారాలు కూడా లేవని స్పష్టమైన నిర్ధారణకు దారి తీయాలి. (నార్టెల్ నెట్వర్క్ నోట్ 22 , పేరా 47 ; పైన పేర్కొనబడినది) మరోవైపు , ఏమాత్రం సందేహం ఉన్నా , వివాదాన్ని నిబంధన ప్రకారం మధ్తవర్తిత్వానికి సూచించడమే (విద్యా డ్రోలియా , నోట్ 7 , పేరా 154.4; పైన పేర్కొనబడినది)

28. విశేష దృష్టితో పరిమిత పరిశీలన అవసరం మాత్రమేకాదు , తప్పని పరిస్థితి. ఈ విషయం నిస్సందేహంగా మధ్యవర్తిత్వం వహించనపుడు బలవంతంగా మధ్యవర్తిత్వం వహించకుండా పార్టీలను రక్షించడం రిఫరల్ కోర్టు విధులతో ముడిపడి ఉన్న అంశం. (ఇంతకుముందు చెప్పబడినదే, పేరా 154.4) ప్రభుత్వ మరియు ప్రైవేటు వనరులను వృధా చేయడాన్ని నిరోధించడానికి సూచనను తిరస్కరించడానికి కోర్టులచే చట్టబద్ధమైన జోక్యంగా పేర్కొనబడింది. (ఇంతకుముందు చెప్పబడినదే ,

పేర 139) ఇంకా , విద్యా డ్రో లియా (పైన పేర్కొనబడినది) లో పేర్కొనట్లుగా , ఈ విధి పరిమిత పరిధిలో ఉన్నట్లయితే, అది అమలు చేయబడనట్లయితే, మరియు కోర్టు జోక్యం చేసుకోవడానికి చాలా అయిష్టంగా ఉంటే, అది మధ్యవర్తిత్వాన్ని మరియు కోర్టు రెండింటి ప్రభావాన్ని బలహీనపరచవచ్చు. కాబట్టి, ఈ కోర్టు లేదా హైకోర్టు చట్టంలోని సెక్షన్ 11(6) కింద అధికార పరిధిని అమలు చేస్తున్నపుడు, దరఖాస్తుదారుడు, ప్రస్తావించిన వివాదాన్ని ఎంపిక చేసినవారివద్దకు అందించడానికి యాంత్రికంగా పని చేయాలని భావించబడదు , డి ఎల్ ఎఫ్ హోమ్ డెవలపర్స్ లిమిటెడ్ వర్సెస్ రాజపుర హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (యన్ సి సి ఆన్లైన్ యస్ సి 781 , పేరాలు 18 ,20) కేసులో వివరించినట్లుగా.

29. **విశ్లేషణ:** మేము ఇప్పుడు ఈ సూత్రాలను ప్రస్తుత కేసుకు వర్తింపజేస్తాము మరియు ప్రాథమిక వాస్తవాలను ప్రాథమికంగా సమీక్షిచడంద్వారా వివాదంయొక్క మధ్యవర్తిత్వాన్ని పరిశీలిస్తాము.

30. ఎస్.పి.ఏం.ఎల్. సబ్జెక్టు కాంట్రాక్టు కింద నిర్దేశించిన పనిని సక్రమంగా పూర్తి చేసింది మరియు ఎన్.టి.పి.సి. ద్వారా 27-3-2019 తేదీన కంప్లీషన్ సర్టిఫికేట్ జారీ చేయబడింది. ఎస్.పి.ఏం.ఎల్. తుది చెల్లింపును విడుదల చేయాలని కోరింది మరియు ఎన్.టి.పి.సి. 10-04-2019 తేదీనాటి లేఖ ద్వారా దానిని విడుదల చేయడానికి అంగీకారం తెలిపింది.

31. 12-4-2019 తేదీన ఎస్ పి ఏం ఎల్ ద్వారా నో డిమాండ్ సర్టిఫికెట్ జారీ చేయబడింది మరియు తుది మరియు చివరి చెల్లింపు ఏప్రిల్ 2019 నాటికి విడుదల చేయబడింది. ఒప్పందం కొనసాగుతున్న సమయంలో లేదా తుది చెల్లింపు విడుదల అయ్యేవరకు ఎస్ పి ఏం ఎల్ యొక్క ఏవైనా పెండింగు క్లెయిముల గురించి రికార్డులో ఏమీ లేదు. ఇది రిట్ పిటిషన్ తో పాటు చట్టంలోని సెక్షన్ 11 కింద మధ్యవర్తిత్వ పిటిషన్ నుండి స్పష్టంగా తెలుస్తుంది.

32. ఎన్ టి పి సి తుది చెల్లింపును విడుదల చేసినప్పటికీ , 14-05-2019 తేదీన ఇది ఎస్.పి.ఏం.ఎల్.యొక్క బ్యాంక్ హామీలను నిలిపివేయడాన్ని సమర్ధించింది , ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పార్టీల మధ్య నెలకొనివున్న వివాదాల కారణంగా.

33. ఎన్ టి పి సి తన 15-05-2019 తేదీనాటి లేఖలో పేర్కొన్న వైఖరిని వ్యతిరేకిస్తూ , ఎస్ పి ఏం ఎల్ ఇతర ప్రాజెక్టులకింద ఉన్న క్లెయిములో బ్యాంకు హామీలను అనుసంధానించడం అన్యాయమని పేర్కొంది. అందుకు ప్రతిగా , ఎన్ టి పి సి కి వ్యతిరేకంగా ఎస్ పి ఏం ఎల్ క్లెయిమ్ ను రూ.72,01,53,899/- కు పెంచింది. అదే సమయంలో , ఈ వాదనలను పరిష్కరించడానికి “న్యాయనిర్ణేత” ను నియమించాల్సిందని ఎస్.పి.ఏం.ఎల్. కోరింది.

34. పైన పేర్కొన్న సందర్భంలోనే 3-7-2019 తేదీన ఎస్ పి ఏం ఎల్ హై కోర్టులో రిట్ పిటిషన్ ను దాఖలు చేసింది. రిట్ పిటిషన్ లోని అభ్యర్ధన , ప్రత్యేకించి 15-5-2019 తేదీన లేవదీసిన భారీ క్లెయిము సందర్భంగా, ప్రాముఖ్యత సంతరించుకుంది. సదరు అభ్యర్ధన సిద్ధంగా ఉన్న స్థితిని ఈ కింద మళ్లీ పేర్కొనబడింది:

> “(ఎ) బ్యాంక్ గ్యారంటీలు (ఏ) 0040 ఐఎల్ జి 002609, (బి) 0040 ఐ ఎల్ జి 001109, (సి) 0040 ఐ ఎల్ జి 001209 , (డి) 0040 ఐ ఎల్ జి 001309 విడుదల చేయడానికి సంబంధించి ప్రతివాది జారీ చేసిన 14-05-2019 తేదీనాటి ఈ-మెయిల్ ను రద్దు చేస్తూ తగిన ఉత్తరువు (రిట్) , ఆదేశం (ఆర్డర్) , లేదా నిర్దేశం (డైరెక్షన్) జారీ చేయాల్సిందిగాను మరియు పైన పేర్కొనబడిన బ్యాంక్ గ్యారంటీలను తక్షణమే విడుదల చేయవలసిందని ప్రతివాదిని ఆదేశించవలసింది...”

35. ముఖ్య భాగంలోగానీ రిట్ పిటిషన్ అభ్యర్ధనలోగాని రూ.72 ,01,53,899/- క్లెయిము గురించిన ఎటువంటి సూచన లేదు. బ్యాంక్ గ్యారంటీలను తిరిగి ఇచ్చే ఆదేశాన్ని కోరడానికి మాత్రమే స్పష్టంగా పరిమితం చేయబడింది.

36. రిట్ పిటిషన్ ను పరిష్కరించేవారకు , హై కోర్టు , 8-7-2019 తేదీన మధ్యంతర ఉత్తర్వుద్వారా, బ్యాంక్ హామీలను అమలు చేయవద్దని ఎన్ టి పి సి ని ఆదేశించింది. మధ్యంతర ఉత్తరువు ఎస్ పి ఏం ఎల్ బ్యాంక్ గ్యారంటీలను సజీవంగా ఉంచడానికి లోబడి ఉంటుంది. మధ్యంతర ఉత్తరువులోని సముచిత అంశాలు:

" ....

2 . నోటీసు జారీచేయండి. ప్రతివాది తరపు న్యాయవాది నోటీసును అంగీకరిస్తారు.

3. అంగీకరించినట్లుగానే , సందేహాస్పదమైన బ్యాంకు గ్యారంటీలు అందించబడిన కాంట్రాక్ట్ పూర్తి అయింది మరియు ఒప్పందం పనితీరు సంతృప్తికరంగా ఉంది , ఎటువంటి వివాదం లేదు. పిటిషనర్ కూడా తనకు మొత్తం అందినట్లుగా పేర్కొన్నారు. మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్ లో పెండింగ్ లో ఉన్న ఇతర కాంట్రాక్టులకు సంబంధించి కొన్ని వివాదాలకు సంబంధించి పిటిషనర్ పై ఒత్తిడి తీసుకురావడానికి , పార్టీల మధ్య ఒప్పందం నిబంధనలకు విరుద్ధంగా బ్యాంక్ గ్యారంటీల విడుదల నిలిపివేయబడుతుందని పిటిషనర్ క్లెయిము.

... ....

6. ఈలోగా , పిటిషనర్ దానిని సజీవంగా ఉంచడానికి లోబడి ప్రతివాదులు బ్యాంక్ గ్యారంటీలను అమలు చేయకుండా నిరోధించబడతారు.

37. 23-7-2019 తేదీన , వివాద పరిష్కార నిబంధనకింద మధ్యవర్తిత్వాన్ని ప్రారంభించాలనే తన ఉద్దేశాన్ని తెలియజేస్తూ ఎస్.పి.ఎం.ఎల్. నోటీసును ఎన్.టి.పి.సి. కి పంపింది.

38. రిట్ పిటిషన్ పెండింగులో వున్న సమయంలో , పార్టీలు తమ క్లెయిములు మరియు కౌంటర్ క్లెయిమ్ల గురించి పలు చర్యల్లో నిమగ్నమై ఉన్నాయి. అదంతా 27-5-2020 తేదీనాటి సెటిల్మెంట్ అగ్రిమెంట్ లో ముగిసింది. సెటిల్ మెంట్ అగ్రిమెంట్ నిబంధనలు ఈ కింది విధంగా ఉన్నాయి:

"ఇప్పుడు, ఇక్కడున్న ప్రాంగణాలు మరియు పరస్పర వాగ్దానాలను పరిగణనలోకి తీసుకున్నట్లయితే , పార్టీలు ఈ కింది విధంగా అంగీకరిస్తాయి."

1. కింద 4వ పేరా లో పేర్కొన్నవిధంగా ఎన్.టి.పి.సి.లో ఇక్కడ పేర్కొనబడిన ఒరిజినల్ బ్యాంక్ గ్యారంటీలు అందిన వెంటనే ప్రస్తుత ఒప్పందాన్ని అమలు చేసినవెంటనే గౌరవనీయమైన హై కోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్ నంబరు 7213/2019 ను ఉపసంహరించుకునేందుకు ఏజెన్సీ చర్యలు తీసుకుంటుంది.

2. ప్రస్తుత ఒప్పందం మరియు కాంట్రాక్టుకు సంబంధించి తదుపరి చర్యలను ప్రారంభించకూడదని ఏజెన్సీ అంగీకరించింది మరియు ప్రస్తుత కాంట్రాక్ట్ ఒప్పందం మరియు ఏజెన్సీ ద్వారా అమలు చేయబడిన పనికి సంబంధించి ఎన్.టి.పి.సి. లిమిటెడ్ కు వ్యతిరేకంగా ఎలాంటి క్లెయిముని లేవనెత్తకూడదని ఏజెన్సీ నిర్ణయించింది, అది మధ్యవర్తిత్వ చర్యలు, సివిల్ దావా, రిట్ పిటిషన్ లేదా ఏదైనా న్యాయ లేదా పాక్షిక న్యాయ ఫోరం ముందు ఏదైనా ఇతర చర్యలు కావచ్చు.

3. ప్రస్తుత ఒప్పందంనుండి ఉత్పన్నమయ్యే మొత్తం చెల్లింపులను స్వీకరించినట్లు ఏజెన్సీ ధృవీకరించింది. మరియు అది మూసివేయబడినట్లుగా

భావించబడుతుంది మరియు ప్రస్తుత ఒప్పందం ప్రకారం ఎన్.టి.పి.సి. లిమిటెడ్ ద్వారా ఏ పద్ధతి ద్వారానైనా ఏజెన్సీకి తదుపరి మొత్తం/దబ్బు చెల్లించబడదు.

.......

5. పెండింగులో వున్న రిట్ పిటిషన్ లో గౌరవనీయమైన ఢిల్లీ హై కోర్టు సూచించిన ప్రకారం బిజిలను (బ్యాంక్ గ్యారంటీలను ) సజీవంగా ఉంచనందుకు ఏజెన్సీకి వ్యతిరేకంగా ఎటువంటి ధిక్కార చర్యలను చేపట్టరాదని ఎన్.టి.పి.సి. లిమిటెడ్ అంగీకరించింది.

39. సెటిల్ మెంట్ అగ్రిమెంట్ కు అనుగుణంగా , ఎన్.టి.పి.సి. 30-06-2020 తేదీన బ్యాంక్ గ్యారంటీలను విడుదల చేసింది, అవి పెండింగులో ఉన్న రిట్ పిటిషన్ కు సంబంధించిన అంశాలు.

40. బ్యాంక్ గ్యారంటీలను సజీవంగా ఉంచాల్సిందిగా ఎస్.పి.ఎం.ఎల్. కు హై కోర్టు నిర్దిష్టమైన దిశానిర్దేశం చేసినప్పటికీ, బ్యాంక్ గ్యారంటీలు 19-11-2019 మరియు 16-12-2019 టీడీలలో ముగియడం గమనార్హం. అయితే , సెటిల్మెంట్ అగ్రిమెంట్లోని ఎక్స్ ప్రెస్ అండర్ టేకింగ్ కు అనుగుణంగా, ఎన్.టి.పి.సి.ఎస్.పి.ఆర్ఎం.ఆర్ఎల్. కు వ్యతిరేకంగా ఎటువంటి ధిక్కార చర్యలను దాఖలు చేయలేదు.

41. సెటిల్ మెంట్ అగ్రిమెంట్ ప్రకారం బ్యాంక్ గ్యారంటీలను విడుదల చేసిన తర్వాత , ఎస్.పి..ఎం.ఎల్. రిట్ పిటిషన్ ను ఉపసహరించుకుంది. ఈ విషయం హై కోర్టు 21-9-2020 తేదీనాటి ఉత్తరువులో నమోదు చేసింది.

42. ఒక నెల రోజుల తర్వాత , 10-10-2020 తేదీన సెటిల్మెంట్ అగ్రిమెంట్ ను అమలు చేయడంలో బలవంతం మరియు ఆర్థిక ఒత్తిడిని ఆరోపిస్తూ చట్టంలోని సెక్షన్ 11(6) కింది ఎస్.పి.ఎం.ఎల్. మధ్య వర్తిత్వ పిటిషన్ ను దాఖలు చేసింది. ఇదీ కాదు , 22-7-2020 తేదీన సెటిల్మెంట్ అగ్రిమెంట్ ను వివాదాస్పదం చేస్తూ ఎన్.టి.పి.సి.కి ఎస్.పి.ఎం.ఎల్. లేఖ ద్వారా సెటిల్మెంట్ అగ్రిమెంట్ తిరస్కరించబడిందని కూడా ఆరోపించబడింది.

43. మధ్యవర్తిత్వ పిటిషన్ కు సమర్పించిన సమాధానంలో , ఎన్.టి.పి.సి. ప్రత్యేకంగా రూ.72,01,53,899/- కాంట్రాక్ట్ పెండింగ్ లో ఉండగా , బలవంతం మరియు ఆర్థిక ఒత్తిడి ఆరోపణలు పూర్తిగా అవాస్తవం. మధ్యవర్తిత్వ పిటిషన్ లో చిత్తశుద్ధి లేదని ఎన్.టి.పి.సి. ఆరోపించింది.

44. పైన సూచించబడినట్లుగా , కేవలం వాస్తవాల సరళమైన కధనం , బలవంతం మరియు ఆర్థిక ఒత్తిడియొక్క ఆరోపణలు నిజాయితీ లేనివని మరియు మధ్యవర్తిత్వానికి సమర్పించడానికి పార్టీలమధ్య ఎలాంటి క్లెయిములు లేవని నిర్ధారించేందుకు దారి తీస్తుంది. ప్రతివాదియొక్క క్లెయిమ్ "ప్రత్యక్షంగా అర్హతలేని, పనికిమాలిన మరియు నిజాయితీ లేని వ్యాజ్యాన్ని " ప్రారంబించే ప్రయత్నం యొక్క వివరణలో సరిపోతుంది. (విద్యా డ్రోలియా నోట్ 7 , పేర 147.11 ; పైన పేర్కొనబడినది) మా ముగింపుకు కారణాలను మేము ఇప్పుడు తెలియజేసే ప్రయత్నం చేస్తాము.

45. పనిని విజయవంతంగా పూర్తి చేసినప్పటికీ బ్యాంక్ హామీలను తిరిగి ఇవ్వకుండా అప్పీలుదారు, ఎన్ టి పి సి చేసిన ఏకైక చట్టం చుట్టూ మొత్తం వివాదం తిరుగుతుంది. ఎస్.పి.ఎం.ఎల్. నో-డిమాండ్ సర్టిఫికేట్ జారీ చేసి , ఎన్.టి.పి.సి. తుది చెల్లింపును విడుదల చేసిన తర్వాత కూడా ఇది కొనసాగింది. ఈ వివాదాస్పద మరియు తిరుగులేని వాస్తవాలు ఢిల్లీ హై కోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయడానికి దారి తీసాయి. బ్యాంకు హామీలను తిరిగి ఇవ్వడానికి షరతుగా సబ్జెక్ట్ కాంట్రాక్ట్ కింద

పెండింగులో ఉన్న క్లెయిములను ఉపసంహరించుకోవడానికి ఎస్ పి ఏం ఎల్ ను బలవంతం లేదా ఆర్థిక ఒత్తిడికి సంబంధించిన ఆరోపణలు లేవు. దీనికి విరుద్ధంగా , బ్యాంకు గ్యారంటీల విడుదలను కొన్ని ఇతర ఒప్పందాలతో అనుసంధానించి ఎన్.టి.పి.సి. యొక్క "చట్ట విరుద్ధమైన " చర్యకు సంబంధించి ఎన్.పి.ఏం.ఎల్. చేసిన ఏకైక ఆరోపణ. ఇది కచ్చితంగా హై కోర్టులోని వాదన మరియు వాస్తవానికి, ఎన్ టి పి సి కి నోటీసు జారీ చేసేటప్పుడు మరియు నిషేధం విధించేటప్పుడు ఈ సమర్పణ హై కోర్టు ద్వారా రికార్డు చేయబడింది. ఈ వాస్తవం స్పష్టంగా విద్యా డ్రోలియా, నోట్ 7, పేరా 147.11 (పైన పేర్కొనబడినది) కేసు సూచిస్తుంది.

46. అయితే సెటిల్మెంట్ అగ్రిమెంట్ ను అమలు చేయడంలో బలవంతం మరియు ఆర్థిక ఒత్తిడికి సంబంధించిన ఆరోపణలు నిజాయితీగా ఉన్నాయా లేదా అనేది ఇప్పుడు పరిశీలిస్తాము. ఈ విచారణ వివాదంయొక్క మధ్యవర్తిత్వంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. రిట్ పిటిషన్ మరియు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు కొనసాగుతున్న సమయంలోనే , ఎస్.పి.ఏం.ఎల్. కు కోర్టు పూర్తి రక్షణ ఉన్నపుడు పార్టీలు సెటిల్మెంట్ అగ్రిమెంట్ ను కుదుర్చుకున్నారు. ఈ అగ్రిమెంట్ సమగ్రమైనది. ఇది (i) ఎం.టి.పి.సి. ద్వారా బ్యాంక్ గ్యారంటీలను విడుదల చేయడం ; (ii) ఎస్ పి ఏం ఎల్ యొక్క రిట్ పిటిషన్ ను ఉపసంహరించుకోవడం , ( iii) బ్యాంక్ గ్యారంటీల గడువు ముగియడానికి అనుమతించినందుకు ఎస్ పి ఏం ఎల్ పై ధిక్కార చర్యలను దాఖలు చేయకుండా ఎన్ టి పి సి ని నిరోధించడం మరియు చివరకు , (iv) మధ్యవర్తిత్వంతో సహా సంబంధిత కాంట్రాక్టు కింద ఎలాంటి ప్రొసీడింగులను ప్రారంభించకుండా ఎస్ పి ఏం ఎల్ ను నిరోధించడం. పార్టీల మధ్య ఎటువంటి స్థిరమైన సమస్యలు పెండింగులో లేవని సెటిల్మెంట్ అగ్రి మెంట్ కూడా నమోదు చేసింది.

47. సెటిల్ మెంట్ అగ్రిమెంట్ అమలు చేయడం వివాదాస్పదంగా లేనందున , 30-06-2020 తేదీన బ్యాంక్ గ్యారంటీల విడుదలకు దారితీసే దాని అమలు కూడా వివాదాస్పదం కానందున

బలవంతం మరియు ఆర్థిక ఒత్తిడియొక్క అభ్యర్ధన తప్పనిసరిగా పరిశీలించాలి. బ్యాంక్ గ్యారంటీలు విడుదలైన దాదాపు మూడు వారాలు గడిచిన తర్వాత 22-7-2020 తేదీన ఎస్.పి.ఎం.ఎల్. ద్వారా తిరస్కరణ లేఖ జారీ చేయబడింది. సెటిల్మెంట్ అగ్రిమెంట్ అమలు చేయబడిన సుమారు రెండు నెలల తర్వాత మరియు వాస్తవానికి రిట్ పిటిషన్ కొనసాగుతున్న సమయంలో ఈ లేఖ జారీ చేయబడింది. సెటిల్మెంట్ అగ్రిమెంట్ ప్రయోజనాలను పొందిన తర్వాత , రిట్ పిటిషన్ 21-9-2020 తేదీన ఉపసంహరించబడింది. ఆ తర్వాత చట్టంలోని సెక్షన్ 11(6) ప్రకారం ప్రస్తుత దరఖాస్తు దాఖలు చేయబడింది. సెటిల్మెంట్ అగ్రెమెంట్ లోని నిబంధనలనుండి బయటపడిందాక మాత్రమే తిరస్కరణ లేఖ జారీ చేయబడిందని సంఘటన అక్రమం వివరిస్తుంది.

48. మధ్యవర్తిత్వానికి సమర్పించాలని కోరిన వాదనలు తర్వాతి ఆలోచనగా లేవనెత్తబడ్డాయని పైన పేర్కొనబడిన వాస్తవాలు స్పష్టపరుస్తున్నాయి. ఇంకా , సెటిల్మెంట్ అగ్రిమెంట్ అమలు చేయడంలో బలవంతం మరియు ఆర్థిక ఒత్తిడికి సంబంధించిన ఎస్ పి ఎం ఎల్ ఆరోపణలు అవాస్తవంతో కూడుకునియున్నవి. అవి పనికిమాలినవిగాను మరియు ఆమోదయోగ్యం కానివిగాను పరిగణించబడతాయి.

49. ఈ తీర్పులో తెలిపిన వాస్తవాల దృష్ట్యా , వాటికంతటికవే వెల్లడించిన దృష్ట్యా , ఇది ముఖతః యోగ్యత కొరవడిన మరియు నిజయితీ లేని వ్యాజ్యాన్ని పరిశీలించడానికి మరియు కొట్టివేయడానికి హై కోర్టు ప్రాధమికంగా పరీక్షించాల్సి ఉండాల్సిన కేసుగా మేము భావిస్తున్నాము. మధ్యవర్తిత్వానికి బలవంతం చేయకుండా పార్టీలను తనిఖీ చేయడానికి మరియు రక్షించడానికి హై కోర్టు పరిమితం చేయబడి మరియు పరిమిత సమీక్షను అమలుపరచాల్సిన కేసులు ఇవి.

50. తదనుసారం , చట్టంలోని సెక్షన్ 11(6) కింద దరఖాస్తును అనుమతించడంలో హైకోర్టు తప్పిదానికి పాల్పడిందని పేర్కొనడంలో మాకు ఎటువంటి సంకోచం లేదు. విద్యాద్రోలియ (పైన పేర్కొనబడినది) కేసులో పేర్కొన్న సూత్రాల నేపథ్యంలో వివాదాల తుది పరిష్కార అంశాన్ని హై కోర్టు పరిశీలించి ఉండాల్సింది.

51. పైన పేర్కొనబడిన వాస్తవాల దృష్ట్యా 8-4-2021 తేదీనాటి మధ్యవర్తిత్వ పిటిషన్ నంబరు 477/2020 లో ఢిల్లీ హై కోర్టు తీసుకున్న నిర్ణయం పక్కన పెట్టబడింది మరియు సివిల్ అప్పీల్ నంబరు 4778/2022 అనుమతించబడింది.

52. పార్టీలు వారి వారి స్వంత ఖర్చులను భరించాలి.

(డాక్టర్ ధనంజయ్ వై.చంద్రచూడ్) భారత ప్రధాన న్యాయమూర్తి

(పమిడిఘంటం శ్రీ నరసింహ) న్యాయమూర్తి

న్యూ ఢిల్లీ

ఏప్రిల్ 10, 2023